ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ ఆదివారం | 12 అక్టోబర్ 2025 | ■ 10 పేజీలు



10

సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

# నల్ల బారుతున్న తెల్లబంగారం

2



- మొక్కపైనే తడిసి.. ముదిగిపోతున్న కాయలు
- ఎకరాకు 2నుంచి 6క్వింటాళ్ల మాత్రమే దిగుబడి
- కూలీ రేట్లు కూడా గిట్టుబాటు కావని ఆందోళన
- అధిక వర్షాల కారణంగానే పత్తి పంటకు నష్టం
- చేతికొచ్చి తడిసి ముద్దవుతున్న తెల్లబంగారం
- చేలల్లో పదునుతో అధికమైన చీడపీడలు
- ఆకుముడతతో ఎర్రబారి ఎండుతున్న మొక్కలు
- సీసీఐ కఠిన నిబంధనలతో మద్దతు గగనమే
- కపాస్ కిసాన్ యాప్‌తో పత్తి రైతుల్లో ఆందోళన
- త్వరలోనే పంట కొనుగోళ్లకు ఏర్పాట్లు

పత్తి పంటకు ఈ ఏడాది ప్రతికూల పరిస్థితులు కనివి స్తున్నాయి. దిగుబడులు భారీగా తగ్గి పోవడంతో రైతులు ది గాలు పడుతున్నారు. మద్దతు ధర పైననే భారీగా ఆశలు పెట్టుకుంటున్నారు. జిల్లాలో ని రైతులు ప్రధానంగా పత్తి పంటనే సాగు చేస్తున్నారు. నల్లరేగడి నేలలకు అనువైన పంట కావడంతో రైతులు అధికంగా పత్తి పంటనే సాగు చేస్తున్నారు. ఈ ఏడాదివ వాతావరణ పరిస్థితులు అనుకూ లించడంతో పంట ఏపుగా పెరిగి కనిపిస్తోంది. కానీ చేతికి వచ్చే దశలో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట ఎరుపుబారిపోయి జౌకు పట్టిపోతుంది. దీంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు వాపోతున్నారు. ఈ వానాకాలలో భారీ వర్షాలతో పత్తి పంటపై తీవ్ర ప్రభా వం పడుతుంది. అధిక తేమతో కాత పూత నేలరాలుతుంది. చేతికొచ్చిన పత్తి నలుపుబారి నాణ్యత లేకుండా పోతుంది. పత్తి కాయల నాణ్యత దెబ్బతినడంతో ధరలు పడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూన్ నుంచి అక్టోబరు 7 వరకు అత్యధిక వర్షాపాతం నమోదయింది. పంట ఏపుగా పెరిగి కలుపు నివారణకు అవకాశం లేక పోవడంతో కలుపు కప్పేస్తున్నాయి. ఎకరానికి 5 నుంచి 6 క్వింటాళ్ల వరకైనా దిగుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. దిగుబడులు తగ్గి పెట్టుబడి ఖర్చులు పెరిగి పోవడంతో నష్టాలే మిగులుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.





10

## ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయసేవలు

- మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ పనులు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్..

జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.

## లక్షల ఏళ్ల నాటి ఏనుగు అవశేషాలతో సింగరేణి ప్రత్యేక పెవిలియన్

- 12 అడుగుల పొడవైన ఏనుగు దంతాలు
- బిర్లా సైన్స్ మ్యూజియంలో ప్రారంభించిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్ -3లో





10

## 48 గంటల్లోగా బాధ్యులను అరెస్టు చేయాలి

- మధుకర్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్
- ఆత్మహత్య కేసులో 12 మందిపై కేసు..
- ఎస్సైపై వేటు
- జిల్లాలో బీజేపీ శ్రేణుల నిరసన

నీల్వాయి మండలంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటించారు. ఆత్మహ్యాత చేసుకున్న మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు.పోలీసులకు 48 గంటల టైం ఇస్తున్నా ఈలోగా మృతికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలన్నారు. ఘటనకు కారణమైన నీల్వాయి ఎస్సైని సస్పెండ్ చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామన్నారు.



## అత్యాశనే ఆసరాగా సైబర్ నేరగాళ్ల మోసాలు

- సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- అపరిచితులు పంపే మేసేజ్‌లు చూడవద్దు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

- ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- దొడ్డిదారిని అధికారంలోకి వస్తున్న బీజేపీ
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి



# నల్ల బారుతున్న.. తెల్లబంగారం

- మొక్కపైనే తడిసి.. మురిగిపోతున్న కాయలు
- ఎకరాకు 2 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే
- కూలీ రేట్లు కూడా గిట్టుబాటు కావని ఆందోళన
- అధిక వర్షాల కారణంగానే పత్తి పంటకు నష్టం
- సీసీఐ కఠినమైన నిబంధనలతో మద్దతు గగనమే
- కపాస్ కిసాన్ యాప్‌తో పత్తి రైతుల్లో ఆందోళన
- త్వరలోనే పంట కొనుగోళ్లకు అధికారుల ఏర్పాట్లు





**ఆసిఫాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
పత్తి పంటకు ఈ ఏడాది ప్రతి కూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. దిగుబడులు భారీగా తగ్గి పోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు. మద్దతు ధర పైననే భారీగా ఆశలు పెట్టుకుంటున్నారు. జిల్లాలో ని రైతులు ప్రధానంగా పత్తి పంటనే సాగు చేస్తున్నారు. నల్లరేగడి నేలలకు అనువైన పంట కావడంతో రైతులు అధికంగా పత్తి పంటనే సాగు చేస్తున్నారు. ఈ ఏడాదివ వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో పంట ఏపుగా పెరిగి కనిపిస్తుంది. కానీ చేతికి వచ్చే దశలో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట ఎరుపుబారిపోయి జౌకు పట్టిపోతుంది. దీంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు వాపోతున్నారు.

**సాధారణ సాగు విస్తీర్ణం..**
జిల్లాలో సాధారణ పంటల సాగు విస్తీర్ణం 4.6 లక్షల ఎకరాలు. కాగా ఇందులో అత్యధికంగా 3.5 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగవుతోంది. ఇప్పుడి ప్పుడే పంట దిగు బడులు చేతికి వస్తున్నాయి. దీంతో పత్తి కొనుగోళ్లను ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడు సీసీఐ ఆధ్వర్యంలో పత్తి పంటను కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే కొనుగోళ్లను ప్రారంభించేందుకు అవకాశం ఉంది. ఈ సారి పత్తి మద్దతు ధర క్వింటాళులకు రూ.8110గా ప్రభుత్వం నిర్ణయించింది. కానీ పంట నాణ్యత, తేమ శాతం, అంతార్జతీయ మార్కెట్ పరిస్థితుల ప్రభావంతో మద్దతు ధర దక్కడం గగనమేనన్న అభిప్రాయాలున్నాయి.

**భారీ వర్షాలతో..**
ఈ వానాకాలలో భారీ వర్షాలతో పత్తి పంటపై తీవ్ర ప్రభావం పడుతుంది. అధిక తేమతో కాత పూత నేలరాలుతుంది. చేతికొచ్చిన పత్తి నలుపుబారి నాణ్యత లేకుండా పోతుంది. పత్తి కాయల నాణ్యత దెబ్బతినడంతో ధరలు పడిపోయే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబరు 7 వరకు జిల్లాలో అత్యధిక వర్షాపాతం నమోదయింది. జిల్లాలో నల్లరే గడి నేలలే అధికగా ఉన్నాయి. కురుస్తున్న భారీ వర్షాలకు నల్లరేగడి నేలల్లో అధిక తేమ పంట ఏపుగా పెరిగి పోయి కలుపు నివారణకు అవకాశం లేక పోవడంతో పత్తి పంటను కలుమొక్కలు కప్పేస్తున్నాయి. ఎకరానికి 5 నుంచి 6 క్వింటాళ్ల వరకైనా దిగుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. దిగుబడులు తగ్గి పెట్టుబడి ఖర్చులు పెరిగి పోవడంతో నష్టాలే మిగులుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

**తేమతో ధరల్లో కోతలు..**
సీసీఐ విధిస్తున్న కఠినమైన నిబంధనలతో పత్తి రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. ముఖ్యంగా తేమ శాతం పేరిట ధరల్లో కోతలు పెట్టడంతో రైతు లకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. 8 నుంచి 12 తేమ శాతం ఉన్న పత్తిని మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుంది. 8 శాతం తమ ఉన్న పత్తికి రూ.8,110 మద్దతు ధరను చెల్లిస్తుంది. అపైగా ఒక్కో పాయింట్‌కు రూ.8,110 గత ఐదేళ్లుగా పెరిగిన మద్దతు ధరలను పరిశీలిస్తే గరిష్ఠంగా రూ.2281 మాత్రమే పెరిగింది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులతో ఏ ఒక్క రైతుకు మద్దతు ధరదక్కడం కష్టంగానే కనిపిస్తోంది. ఎందుకు కంటే అక్టోబరు నుంచి జనవరి వరకు తేమ అధికంగా ఉండడంతో మద్దతు ధర దక్కే అవకాశమే ఉండదు. అలాగే తేమ, నాణ్యత పేరిట సీసీఐ కొనుగోళ్లకు కొర్రీలు పెట్టడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి పంటను అమ్ముకొనే పరిస్థితి ఎదురవుతుంది. కాగా ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్‌లో క్వింటాలు పత్తికి రూ.5 వేల నుంచి రూ.7 వేల లోపే ధర పలుకుతోంది. దీంతో రైతులు నష్ట పోతున్నారు.



# ఆవుపై పులి దాడి

## భయాందోళనలో ప్రజలు

**బెజ్జూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఆవుపై పులి దాడి చేసిన ఘటన సిర్పూర్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలో పులి సంచరిస్తుంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం సాయంత్రం సిర్పూర్ మండలం నవేగాం గ్రామ గ్రామానికి చెందిన జుంగారి శివరాం ఆవుపై దాడి చేసి హతమార్చింది. నవేగం గ్రామ సమీపంలోనే ఆవు పై పులి దాడి చేయడంతో గ్రామస్తులంతా భయంతో గుంపులు గుంపులుగా పొలం వద్దకు వెళ్తున్నారు. అటవీ ప్రాంతంలో మేతకు వెళ్ళిన ఆవు పై పులి దాడి చేయడంతో కలకలం సృష్టించింది. దీంతో మండలంలోని నావేగం, ఇటిక్యాల పాడు గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. ఎక్కడైనా పులి ఉన్నట్లు తెలిస్తే.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



**తాండూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బీజేపీ నాయకుడు మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు ఇవాళ మండల కేంద్రంలోని ఐబీ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచి ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న మధుకర్ పై కక్ష సాధింపు చర్యలో భాగంగా అక్రమంగా కేసు బనాయించి ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే స్పందించి మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసి మధుకర్ కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చర్యలు తీసుకోవాలని కోరారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ రాస్తారోకో వద్దకు చేరుకొని ఆందోళన చేస్తున్న నాయకులను బలవంతంగా తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. కార్యక్రమంలో నాయకులు భరత్ కుమార్, మహీధర్ గౌడ్, శ్రీకృష్ణదేవరాయలు, తిరుపతి, శేషగిరి, తుకారం, మల్లేష్, సీతాల్, చిరంజీవి, కుమార్, సురేష్, ప్రవీణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హక్కులు కాపాడటం అందరి బాధ్యత



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. వారి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్ట్ లైన్, ఐసీపీఎస్, ష్యూర్ ఎన్జీవో పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు ఎవరికి భయపడకుండా డయల్ 1098, 100 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీనివాస్, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, క్రీడాపాఠశాల కోచ్ కబిర్ దాస్, డీసీపీయూ కౌన్సిలర్ పద్మ, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ వెంకటేష్, ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్ వైజర్లు కిరణ్, సౌజన్య పాల్గొన్నారు.



## వైన్స్ షాపుల్లో చోరీలకు

# పాల్పడ్డ దుండగుల అరెస్ట్

**ముథోల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ముధోల్, తానూర్ మండల కేంద్రాలలోని వైన్సు షాపులలో చోరీలకు పాల్పడ్డ దుండగులను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. శనివారం భైంసా పట్టణంలోని ఎస్.డి.పి.ఓ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం తాడ్ బిలోలీ గ్రామానికి చెందిన ఆరుగురు దుండగులు ముథోల్ కేంద్రంలోని వైన్స్‌లో రెండు లక్షల 50 వేల రూపాయలు, తానూర్ కేంద్రంలోని వైన్ షాపులో దాదాపు 80 వేల రూపాయలను చోరీ చేశారన్నారు. అంతేకాకుండా ఇక్కడి బాటిల్స్ ను తీసుకెళ్లి రెంజల్ మండలంలోని బెల్ట్ షాపులలో విక్రయించారన్నారు. ముథోల్ ఎస్‌హెచ్‌వో, తానుర్ ఎస్‌హెచ్‌వోలు టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో దుండగులను పట్టుకున్నారన్నారు. సమావేశంలో ముథోల్ సీఐ మల్లేష్, ఎస్ఐ బిట్ల పెర్సిస్ తానుర్ ఎస్ఐ జుబేర్ పాల్గొన్నారు.

## భైంసా బస్టాండ్‌లో ఏటీఎంను

# పగలగొట్టిన దుండగులు

**ముథోల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
భైంసా బస్టాండ్‌లో ఉన్న ఏ.టి.ఎం మిషన్‌ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి, చోరికి యత్నించగా, విఫలయత్నం అయ్యింది. ఈ ఘటనలో ఏ.టి.ఎం మిషన్‌లో ఉన్న క్యాష్ పోలేదు. అయితే మిషన్‌ను ధ్వంసం చేసేందుకు తెచ్చుకున్న ఆయుధాలు అక్కడే వదిలి వెళ్ళారు. ఇక సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిత్యం రద్దీగా ఉండే బస్ స్టాండ్‌లో ఇలాంటి ఘటన జరగడంతో జనాలు ఉలిక్కి పడ్డారు.




# బోథ్‌లో 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

- రూ.10 కోట్లతో పట్టణ సుందరీకరణ..
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బోథ్ పట్టణంలో 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. అలాగే పట్టణ వర్గీకరణకు 10 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం బోథ్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని పలు కూడళ్లను, వీధులను పరిశీ లించారు. బోథ్ పట్టణాన్ని మోడల్ బోథ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు కూడళ్లను, వీధుల్లో నాయకులతో, ఆర్అండ్‌బీ, పీఆర్ శాఖ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. బీడీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాలనీల్లో ఉన్న రోడ్లను స్వయంగా పరిశీలించామని తెలిపారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా మోడల్ బోథ్‌గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. బోథ్‌లో డిగ్రీ కాలేజీ, ఫైర్ స్టేషన్ కొరకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి డీఈ అరవింద్, పీఆర్డీఈ ధర్మేందర్, ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.





## లక్షల ఏళ్ల నాటి ఏనుగు అవశేషాలతో
# సింగరేణి ప్రత్యేక పెవిలియన్

- 12 అడుగుల పొడవైన ఏనుగు దంతాలు
- బిర్లా సైన్స్ మ్యూజియంలో ప్రారంభించిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్

**కోల్‌బెల్ట్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, జి.పి. బిర్లా పురావస్తు, ఖగోళ మరియు వైజ్ఞానిక సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్టు గనిలో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నా యన్నారు. ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, సంస్థల సరసన సింగరేణి కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

**డైనోసర్ పెవిలియన్ పక్కనే స్టెగోడాన్..**
ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడంపై బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుంజయ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థి పంజరాన్ని పున:ప్రతిష్టించామని, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయంటే..**
రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలిపారు. యాజమాన్యం వీటిని పరిశోధకులకు చూపించగా.. ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం జీవించి.. 6 వేల సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలుగా గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా.. నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువుతో ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి అందజేయగా.. మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్‌కు గతంలోనే సింగరేణి అందజేసింది.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు.. కాంగ్రెస్‌కు చెంపపెట్టు



**మంచిర్యాల, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి బీసీల 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టే కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, గజేల్లి వెంకటయ్య పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు. దీనిలో భాగంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగాడ్ బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ తీర హైకోర్టుకు వెళ్లి ఆబాసు పాలైయిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోను లబ్ధి పొందాలని చేసిన కుట్రలు ఆ పార్టీకి చెంపపెట్టుల మా రాయన్నారు. 50 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఏ ఒక్క సారి కూడా బీసీ అంశాన్ని ప్రధాని, కేంద్ర మంత్రులకు, అఖిలపక్ష నాయకుల దృష్టికి తీసుకుపోలేదు అన్నారు. బీసీ పక్షపాతి అని చెప్పుకుంటున్న బీజేపీ ఈ రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు ఏనాడు బీసీల రిజర్వేషన్లపై పార్లమెంటులో లేవనెత్తిన సందర్భం లేదన్నారు. బిజెపి పార్టీ కూడా బీసీల వ్యతిరేక పార్టీనె కాని మేము రిజర్వేషన్ల కు మద్దతు అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలు ఏనాడు రిజర్వేషన్లపై పట్టించుకున్న పాపాన పోలేదాన్నారు. టిఆర్ఎస్ పార్టీ కూడా బీసీల కు 42 శాతం రిజర్వేషన్లపై కల్లిబొల్లి మాటలు చెబుతుందన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల అశోక్, చెలిమెల అంజయ్య, రాగి రాజేష్, నరసయ్య, చంద్రగిరి, చంద్రమౌళి, వేణుగోపాల్, బిక్షపతి, సతీష్, శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు.




### గంజాయి అక్రమ రవాణా చేస్తున్న
# ముగ్గురు యువకుల అరెస్టు
### గంజాయి సాగు చేసినా, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ రాజ శేఖర్

**మందమర్రి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్ అయ్యారు. వారి వద్ద 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ నుంచి ముగ్గురు వ్యక్తులు గంజాయిని తీసుకొని వస్తున్నారని పక్కా సమాచారం మేరకు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ఈ తనిఖీలలో ద్విచక్ర వాహనం పై, స్కూటీ పై వస్తున్నా ముగ్గురు వ్యక్తుల నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్టు వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో మందమర్రి మండల పరిధిలోని పొన్నారం గ్రామానికి చెందిన వేల్పుల వర్షిత్(21), ఆదిల్ పేట గ్రామానికి చెందిన వేల్పుల రాహుల్ (21), మంచిర్యాల మండలం నస్పూర్ గ్రామానికి చెందిన మనిదీప్ (21)లు ఉన్నారు. వీరు ముగ్గురు కాగజ్ నగర్ కి చెందిన ఓ వ్యక్తి వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి వీళ్లు నివసించే ప్రాంతంలో అమ్మడానికి, వారి వ్యక్తిగత వినియోగానికి తీసుకొస్తుండగా పట్టుబడ్డారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వీరు నేరాలకు పాల్పడినట్టు విచారణలో ఒప్పుకున్నారు. మాదక ద్రవ్యాలకి సంబంధించిన నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు ఎస్ఐ రాజశేఖర్. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుళ్లు రాము, రాజేశ్వరరావు, సయ్యద్ మహమ్మద్ లను బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అభినందించారు.

## టీకాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

**జన్నారం, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
టీకాలతో చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సూపర్వైజర్ కొల్లూరి కమలాకర్, ఏఎన్ఎం మాధవి అన్నారు. శనివారం జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పలువురు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు తల్లిపాలు చిన్నారులకు వరం లాంటివని పేర్కొన్నారు. మూడేళ్లలోపు చిన్నారులకు తల్లిపాలను తాగించాలని వారు సూచించారు. తల్లి పాలలో పోషకాలుంటాయన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జమున పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు భూపెల్లి శ్రీధర్ రాజీనామా



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి, రాజీనామా చేస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకుడు భూపెల్లి శ్రీధర్ ప్రకటించారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు పంపినట్లు ఆయన పేర్కొన్నారు. 2001 సంవత్సరం నుండి 2025 ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ నమ్మకంగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ పని చేసినట్లు పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు అనేకమైన పదవుల్లో ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు ఐదు సంవత్సరాల వరకు పాదాలకు పాదరక్షలు కూడా వేసుకోకుండా కఠిన దీక్ష కూడా చేశామన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే వరకు నా పాదాలకు పాద రక్షలు వేసుకోను అని కఠోర మైన దీక్ష చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేశానన్నారు. తన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో అభిమానంతో కొడుకుకు రాజీవ్ గాంధీ అని, కూతురికి ఇందిరా ప్రియదర్శిని అని నామకరణం చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానం చాటుకున్నామన్నారు. అయినా తమకు అవమానమే జరుగుతుందని అందుకే మనస్థాపం చెంది ఎంతో అభిమానించే నాయకులను, కాంగ్రెస్ పార్టీని సైతం వదులుకుంటున్నానని పేర్కొన్నారు.

## బుగ్గలో కార్తీక మాసం ఏర్పాట్లు ప్రారంభం

**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద శనివారం కార్తీకమాసం వేడుకలకు సంబంధించి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. భారీగా కురిసిన వర్షాల కారణంగా దేవస్థానం ముందు భాగం బురదగా మారడంతో మొరంతో చదును చేయించారు. ఆలయ పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించి మట్టి రోడ్లను చదును చేశారు. కోనేరులో నీటిని నింపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లను ప్రారంభించినట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ క్లర్క్ భాను తెలిపారు.






## తెలంగాణ బంద్ విజయవంతం చేయండి

**నిర్మల, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో బీసీల ఐక్యత కోసం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో 14న బంద్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నేతలు తెలిపారు. శనివారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో సంఘ నాయకులు పున్నం నారాయణ గౌడ్ అనుముల భాస్కర్ కిరణ్ కుమార్ గజేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఈ బంద్‌లో తెలంగాణలోని బీసీ కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంఘాల పోరాటం ఆగదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక తోడే యంత్రాలు స్వాధీనం



**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ సోన్ మండలాల్లో స్వర్ణ వాగులో నీటిలో నుండి ఇసుక తీసుకున్న యంత్రాలను పోలీసులు శనివారం పట్టుకున్నట్టు తెలిపారు. స్వర్ణ వాగులో నీటిలో నుండి ఇసుక తీసేందుకు డాక్టర్ సాయంత్రం ఇసుకతోడే యంత్రాలను వినియోగిస్తుండగా పోలీసులు వాటిని పట్టుకొని రెవెన్యూ కార్యానికి తరలించినట్టు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తా



**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో తనను గెలిపిస్తే సంఘం అభివృద్ధికి ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవరకోట మాజీ చైర్మన్ ఆమెడ శ్రీధర్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలో ఆర్యవైశ్యులను కలిసి అభివృద్ధి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ఈనెల 18న జరిగే ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలవాలని కోరారు.

## వైభవంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు

**భీంపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి గ్రామంలో బతుకమ్మ నిమజ్జన వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని బతుకమ్మలను డప్పుల చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు సమర్పించుకున్నారు. సాంస్కృతిక పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- సైబర్ నేరాలకైన 1930కి సంప్రదించాలి
- జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన తెలిపారు. వారం రోజుల్లో జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలలో బాధితులు వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో గోల్డెన్ అవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నీడలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలి



**తలమడుగు, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని ఎంపీ గోడం నాగేష్ అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు ఎంపీతో పాటు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎప్పుడైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గోక గణేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కేదరేశ్వర్ రెడ్డి, సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, చంద్రకాంత్, రాజు, వెంకటస్వామి, మహేందర్ యాదవ్, పాయల్ జ్ఞానేశ్వర్, భుజంగరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బాకీకార్డులతో బీఆర్ఎస్ నాయకుల వినూత్ననిరసన

**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
హామీలు ఇచ్చి గెలిచిన సీఎం రేవంత్ రెడ్డి మాటతప్పినందుకు రాజీనామా చేసి గద్దెదిగాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం ప్రజలకు బాకీ పడిన హామీ కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ బాకీలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడతారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడంతో పాటు స్థానిక ఎన్నికల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల పేరుతో మారుమరో ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు ఎరుకల సుందర్ రావు,నూనేటి సత్యనారాయణ, గోగర్ల సత్యనారాయణ, కాంపల్లి రాజం, మద్దెలగోపి తదితరులు పాల్గొన్నారు.





## సమాచార హక్కు చట్టం బలోపేతానికి కృషి చేయాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు డా. యర్రమాద కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సమాచార హక్కు వికాస సమితి జిల్లాధ్యక్షుడు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 51(ఎ) సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. సహ చట్టం గురించి జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ మమాట్లాడుతూ జవాబుదారితనం, పారదర్శకత కోసమే సహ చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం పౌరులకు గల ప్రాథమిక విధులు, బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులు అందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తు దారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలో గల ఆర్టిఐ సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టిఐ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమాచార వికాస సమితి జిల్లా ఉపాధ్యక్షులు మునీశ్వర్ సుదర్శన్. జిల్లా సహాయ కార్య దర్శి కర్నెవర్ శేఖర్.కమలాకర్ తాళ్ల రవీందర్, క్రాంతికారి హమాలి యూనియన్ గౌరవ జిల్లా అధ్యక్షులు షేక్ సైజాద్ హుస్సేన్, ఎస్ఆర్పిసి జిల్లా అధ్యక్షులు మస్కరాజు, డైరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పసుపుల విజయ్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బోరేకర్ గంగారాం, సమాచార హక్కువికాస సమితి సభ్యులు మేకల జితేందర్, సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్, తప్రే, ఆనంద్, సుక్దేవ్ హరీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచుదాం




**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా ప్లీనం స్థానిక తెలంగాణ బాలికల పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ వెల్మల మధు హాజరై మాట్లాడుతూ నేడు అనూహ్యంగా కురుస్తున్న వర్షాలకు, క్లౌడ్ బర్స్ట్ కు కారణం అడవుల విధ్వంసం, అధిక శిలాజ ఇంధనాల వినియోగం అని తెలియజేశారు. ఈ సమావేశంలో వాతావరణ మార్పులు-వర్షాలు, క్లౌడ్ బర్స్ట్ అను అంశంపై ప్రసంగించారు. నేడు మనిషి దురాశ, దుశ్చర్యల వలన నశించి పోతున్న అడవి, జీవ వైవిధ్యంను కాపాడటానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కవ్వాల్ టైగర్ జోన్ లాంటి అభయారణ్యాలను ఏర్పర్చవలిసిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిని మానవ ఆవాస యోగ్యంగా కాపాడాలంటే ప్రతి ఒక్కరు ఇంటి ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటాలని, వ్యక్తిగత వాహనాలకు బదులు, సామాజిక రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని సూచించారు.

# ఐసీడీఎస్ పరిరక్షణకై పోరాడుదాం

## ఐసీడీఎస్ నిర్వీర్యం చేసేలా కుట్రలు - ఘనంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా మహాసభలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

ను నిర్వీర్యం చేసేల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టేల పోరాటలకు సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల మల్లేష్ అన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై, ఐసిడిఎస్ పరిరక్షణకై పోరాడుదామని పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయం ఎదుట యూనియన్ జాతీయ కమిటీ సభ్యురాలు సునీత జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీటీర్ అన్నది వే పరిసర సత్యనారాయణ చిత్రపటాలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నారులకు



అనేక సేవలు అందిస్తున్న ఐసీడీఎస్ స్త్రీ శిశు సంక్షేమ లక్ష్యాన్ని నీరుగార్చేందుకు ప్రతి ఏటా బడ్జెట్‌ను తగ్గిస్తున్నారని ఆరోపించారు. ప్రైమరీ స్కూళ్లు, పీఎం శ్రీస్కూళ్లను అనుసంధానం చేసి అంగన్వాడీలను మూసివేసేల యత్నాలు సాగుతున్నాయన్నారు. వాటిని తిప్పికొట్టేల మహాసభల్లో వచ్చే మూడేళ్ల కోసం కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రజలను భాగస్వాములను చేస్తు పోరాటలు చేసి ఐసీడీఎస్ ను పరిరక్షించుకుంటామన్నారు. ప్రభుత్వాలు విధానాలపైన చర్చించి సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో పోరాటాలను నిర్వహించేందుకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదికగా కానున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని అందులో భాగంగా పిఎంసి స్కూళ్లను తీసుకొచ్చి అంగన్వాడీలకు పోటీగా నిలిపిందని అన్నారు. ప్రతి బడ్జెట్లో ఐసిడిఎస్‌కు నిధులను తగ్గిస్తూ నిర్వీర్యానికి పాల్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి మరిచిందని అన్నారు. అంగన్వాడి హక్కుల సాధన కోసం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అపోరాటాల్లో అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ ఉపాధ్యక్షులు నైతం శోభ, లింగాల చిన్నన్న,అగ్గిమల్ల స్వామి, గంగన్న సహాయ కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, అంగన్వాడి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి.వెంకటమ్మ, కే. సునీత నాయకులు పద్మ కళావతి, సుజాత, సుభద్ర పాల్గొన్నారు.



## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

### పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతూ దొడ్డిదారిన అధికారంలోకి వస్తుందని, ఓటు చోరీపై ప్రజలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. పట్టణంలోని పాత బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో శనివారం ఓట్ చోరీపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ చోరీపై పూర్తి ఆధారాలతో వివరాలు బయటపెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఓట్ చోరీ జరిగే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను తొలగించడమే కాకుండా బీజేపీకి అనుకూలంగా ఉన్న చోట నూతన ఓటర్లను చేరుస్తూ ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టారని కోరారు. అంతేకాకుండా ఈవీఎం మిషన్లు రద్దు చేసి బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాలు చేసిన పత్రాలు మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ‘బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది బీజేపీ’

**సారంగాపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**



42 శాతం బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డుపడిందని సారంగాపూర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్లు అబ్దుల్ హాది,సోమా భీమ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొట్టే శేఖర్ లు అన్నారు. శనివారం మండలంలోని విలేకర్ల సమావేశం లో మాట్లాడారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కడతారని నేపంతోనే బీజేపీ నాయకులు కోర్టుల్లో కేసు వేసి అడ్డుకోవడమే కాక కాంగ్రెస్ పార్టీపై విమర్శిస్తున్నారన్నారు. బీసీ బిల్లు రాష్ట్రపతి, గవర్నర్ల దగ్గర ఆగిపోవడంతో బీసీల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. అన్ని పార్టీల ఆమోదంతో తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్ కు పంపితే పెండింగ్లో పెట్టి పైగా నెపం కాంగ్రెస్ ప్రభుత్వం పై నెట్టడం బీజేపీ నాయకులకే చెల్లిందన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లుకు ఆమోదం తెలిపేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, కైలాస్, రాజేశ్వర్, రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు అందాలి



### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఫలాలు నిరుపేదలకు అందలాంటే రాజకీయాలకు అతీతంగా పనులు జరగాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నిరుపేదల సొంతింటి కలలు సహకారం చేసేలా చేపడుతున్న ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం బోరజ్ మండలంలోని పూసాయి, మాండగడ గ్రామాలలో ఇందిరమ్మ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అంజూరైన ఇండ్లకు స్థానిక నాయకులు, లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఇండ్లు లేని నిరుపేదలు ఎవ్వరు ఉండకూడదని సదుద్దేశంతో ఇప్పటికే 4 కోట్ల 80 లక్షల ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఈ సంవత్సరం మరో 2 కోట్ల 40 లక్షల ఇంటి నిర్మాణ కార్యక్రమం జరుగుతోందన్నారు. పేదల సొంతింటి కలను సహకారం చేసేలా భూమి పూజ చేసిన ఇండ్లకు అధికారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. కార్యాలయంలో పలువురు బీజేపీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటు పడుతోందని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మ నిర్భర్ ఇన్ పల్సేస్ ప్రాజెక్టులను లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు స్టాళ్ళను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోడీ పాటు పడుతున్నారని అన్నారు. అధునాతన సాంకేతికతతో వ్యవసాయ ఉత్పత్తులను పెంచండం, యాంత్రీకరణ తదితర అంశాలకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎన్.రామగోపాల వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, జిల్లా ఉద్యాన అధికారి నరసయ్య, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. రఘువీర్, డా.ఎం.సురేశ్, డా. జి.శివ చరణ్ పాల్గొన్నారు.

## సోమవారం నుంచి యధావిధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



## మధుకర్ మృతికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం



**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షుడు ఏట మధూకర్ ప్రభుత్వ హత్యకు నిరసనగా శనివారం బెల్లంపల్లి పోచమ్మ టెంపుల్ సెంటర్లో బిజెపి శ్రేణులు బిజెపి శ్రేణులు కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు గజెల్లి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండల కేంద్రంలోని పోచమ్మ గడ్డ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మధూకర్ ఆత్మహత్యకు కారణమైన వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రబట్ల సంతోష్, గాలి మధు, కమలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. మధుకర్‌ను మానసికంగా హింసించి ఆత్మహత్యకు ప్రేరేపించిన నిల్వాయి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గాదర్ల నగేష్, ముత్తే రాములు ఉపాధ్యక్షులు రఘు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## పీఎస్‌ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

**ముథోల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను అలాగే కేసుల పురోగతిని తెలుసుకొన్నారు. అనంతరం పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. గ్రామాలలో గస్తీ, పెట్రోలింగ్ చేపట్టాలన్నారు. రూరల్ సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

### అథ్లెటిక్స్ పోటీలలో
## గురుకులానికి 12 పథకాలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని కాసిపేట గురుకుల విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీలలో 12పథకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలిపారు. శనివారం క్రీడాకారులను ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలలో రాణించడం ద్వారాఉద్యోగ అవకాశాలలో ముందుంటారన్నారు.

## పండుగలకు ఆదరణ కరువు



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ సాంప్రదాయ పండుగలకు ఆదరణ కరువైందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం పట్టణంలోని బతుకమ్మ నిమర్జనం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న దంపతులు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. గత ప్రభుత్వం తెలంగాణ సంప్రదాయ పండుగగా గుర్తించి మహిళలకు బతుకమ్మ చీరలను అందించిందని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ కాసిపేట జెడ్పీటీసీ అభ్యర్థిగా
## వెంకటరమణ పేరు ఖరారు

**కాసిపేట, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ కాసిపేట మండల జడ్పీటీసీ అభ్యర్థిగా గొంది వెంకటరమణ ఖరారయ్యారు. ఈ మేరకు అధిష్టానం ప్రకటించడంతో గ్రామాల్లో జోరుగా ప్రచారం ప్రారంభించారు. కాసిపేట మండలంతో పాటు అనేక ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు గొంది రాయల్స్ సంస్థ స్థాపించి క్రీడాకారులకు సదుపాయాలు కల్పించడంతో ముందంజలో ఉన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ బీఆర్ఎస్ నాయకుడిగా గొంది వెంకటరమణ అందిస్తున్న సేవలకు గాను ప్రజల మద్దతు ఉంటుందనే అభిప్రాయం మేరకు జడ్పీటీసీ టికెట్ కేటాయించినట్లు తెలుస్తుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గొంది వెంకటరమణ ప్రజలను కోరారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

**మంచిర్యాల, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో సేవా భావం పెంపొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర లీడర్ ట్రైనర్ (ఎల్టీ) షరీఫ్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని ఐఐటీ చుక్కా రామయ్య హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల, గోదావరిఖని చుక్కారామయ్య పాఠశాలల చైర్మన్ కొమ్ము దుర్గా ప్రసాద్ తో కలిసి ఆయన మాట్లాడారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో సమయపాలన, క్రమశిక్షణ, కర్తవ్యం తెలుస్తుందని, సహచరులు, సమాజానికి సేవ చేయాలనే మనస్తత్వం ఏర్పడుతుందన్నారు. బృందాన్ని ముందుకు తీసుకెళ్లడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి నాయకత్వ




లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇతరులతో కలిసి పని చేయడం వల్ల సహకార భావం నేర్చుకుంటారని, శిబిరాలు, అవుట్ డోర్ యాక్టివిటీల ద్వారా పర్యావరణం పట్ల మమకారం పెరుగుతుందని, వివిధ కార్యకలాపాలు, పోటీల ద్వారా ధైర్యం, నమ్మకం పెరుగుతుందని, ఆపద సమయంలో సహాయం చేయడం, దేశభక్తి, బాధ్యతలు తెలుస్తాయన్నారు. విద్యార్థుల్లో సేవే మానవ ధర్మం అనే భావనను పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదం చేస్తుందన్నారు. దేశానికి సేవ చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం ఆనందదాయకమని, మీరు చేసే సేవలతోనే గవర్నర్, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులందుకునే అవకాశంతో పాటు సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగాలలో రిజర్వేషన్ లభిస్తుందన్నారు. స్కౌటింగ్ ద్వారా సమాజానికి సేవ చేసే ఆత్మను పెంపొందించుకోవాలని, ఇది కేవలం శారీరక శిక్షణ కాదని, మానసిక బలం కలిగించే ఉద్యమం అని అన్నారు. అనంతరం విద్యార్థులతో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

# వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి



**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి ధన ధాన్య యోజన కార్యక్రమంపై ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన రైతులకు అవగాహన కల్పించారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్రం రూ 42 వేల కోట్లతో లాభదాయక వ్యవసాయ కార్యక్రమాలకు రూపకల్పన చేసిందని చెప్పారు. పప్పు ధాన్యాల ప్రత్యేకత పై అవగాహన పెంపొందించారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాగు రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఎఫ్ పిసి డైరెక్టర్లు శ్రీనివాసరావు, తిరుపతి మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పంటలు పండించాలని, సహజ వ్యవసాయం వైపు ముగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియాసుగంధి, డాక్టర్ మహేష్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సాద్వి, ఎఫ్ బి సి సలహాదారు శ్యాంసుందర్రావు, రైతులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డు పై ప్రయాణం నిత్యం నరకం



**జైనూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు పరండోలి, ముఖదంగూడా మహారాజుగూడా గ్రామాలకు రహదారి మరియు సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య. తమ గ్రామానికి ఉమ్రీ క్రాస్ రోడ్ నుంచి పరడోలీ గ్రామం వరకు బీటి రోడ్డు మంజూరు అయినప్పటికీ గతంలో పనులు జరుగుతున్న సమయంలో అటవీ శాఖ అధికారులు రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని పరండోలి, ముఖదం గూడా,మహారాజుగూడా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి వెళ్లే రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంబులెన్స్ గ్రామానికి రాని పరిస్థితి ఉందని రోగులు గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీలో 1600 మంది ఓటర్లు ఉన్న తమను పట్టించుకోవడంలేదని, గ్రామంలో కనీసం సెల్ఫోన్ నెట్వర్క్ కూడా లేదని ముఖదం గూడా, మహారాజు గుడా గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. అత్యవసర సమయంలో సమాచారం అందించాలన్న పరండోలి గ్రామానికి వచ్చి సమాచారం అందించి వెళ్తున్నామని గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ వారు టవర్ నిర్మాణం కొరకు స్థలం సేకరించినప్పటికీ ఇప్పటివరకు పనులు మొదలు కాలేదని అధికారులు స్పందించి బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీంతోనైనా సమాచార వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రమేష్, చగన్, యూత్ అధ్యక్షుడు రాథోడ్ బాలకృష్ణ గ్రామ స్తులు ఉన్నారు.

# ఎస్‌బిఐ ప్రమాద బీమా చెక్కు అందజేత

**కాసిపేట, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం జంగుగూడకు చెందిన వెడ్మ కిషన్ ఇటీవల మృతి చెందగా ఎస్‌బీఐ ప్రమాద బీమా ఉండడంతో రూ.10 లక్షల 10 వేల ప్రమాద బీమా చెక్కును కిషన్ తల్లి వెడ్మ బాదు బాయి, భార్య వెడ్మ సుమలతకు అందజేశారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ పూసర్ల కిరణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ చహకటి యాదవరావు చేతుల మీదుగా చెక్కును అందించారు. ఏప్రిల్ 9న విద్యుత్ ప్రమాదంలో జంగు మృతి చెందగా ప్రమాద బీమా ఎస్‌బీఐ ఉండడంతో క్లైమ్ చేసి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ క్యాషియర్ సాయి ప్రీతమ్, ఆదానీ కంపెనీ హెచ్ఆర్ జీఎం కులకర్ణి, ఆదివాసీ సంఘాల నాయకులు ఆడే జంగు, పెంద్రం హన్మంతు, తిరుపతి రెడ్డి, రొడ్డ కిష్టయ్య, కనక గోవర్ధన్, మడావి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.






### సోమవారం నుంచి యధావిధిగా
## ప్రజావాణి కార్యక్రమం
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ జెట్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా కొనసాగించబడుతుందని అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు, అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, విజ్ఞప్తులను నేరుగా అధికారుల సమక్షంలో సమర్పించుకోవచ్చని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ముఖ్య వేదికగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం

**కాసిపేట, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్‌లో కాంగ్రెస్ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. కాంగ్రెస్ నాయకుల అరాచకం వల్ల వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య చేసుకోవడంపై నిరసన చేపట్టారు. బీజేపీ కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ నాయకుల అక్రమ కేసులు, వేధింపుల వల్ల ఆత్మహత్య అటవి ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకున్న ఘటన బీజేపీ నాయకుల మనసులను కలచివేసిందని పేర్కొన్నారు. ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ నాయకులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దేవనూరి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు దోమల రామచందర్, కార్యదర్శి మెస్రం తిరుపతి, చొప్పదండి విష్ణువర్ధన్, గుంపుల సదయ్య, ముత్యాల నవీన్ కుమార్, సీనియర్ నాయకులు నైతాం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమికి కన్నం వేసిన కేటుగాళ్లు

**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ కన్నాల గ్రామంలో భూ మాఫియా పెట్రగిపోతుంది. భూముల ధరలకు రెక్కలు పెరగడంతో జాతీయ రహదారి అయిన కన్నాల గ్రామంలో కొందరు బడా బాబులు, అధికార పార్టీ రాజకీయ నాయకులు అర్ధరాత్రి ట్రాక్టర్లతో ప్రభుత్వ భూములను చదును చేస్తూ కబ్జాలకు పాల్పడుతుండడం విస్మయానికి గురిచేస్తోంది. జాతీయ రహదారి రహదారి ఏర్పడడంతో బెల్లంపెల్లి పట్టణంలోని కన్నాల గ్రామం లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. అధికార పార్టీకి సంబంధించిన కొందరు బడా వ్యక్తులు కన్నాల గ్రామం శివారులోని ప్రభుత్వ భూముల్లో యదేచ్చగా కబ్జాలకు పాల్పడుతూ పెట్రేగిపోతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి కన్నాల గ్రామంలో ప్రభుత్వ భూములపై కన్నేసిన వ్యక్తులు అధికార పార్టీ పేరుతో అధికారులను మచ్చిక చేసుకుని భూకబ్జాలకు పాల్పడుతున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాలలో సర్వేనెంబర్ 170 ప్రభుత్వ భూమి వేల ఎకరాల్లో ఉంది. అధికారులు ప్రభుత్వ భూములను పర్యవేక్షించాల్సింది పోయి నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం తో ప్రభుత్వ భూముల్లో భూమాఫియా పెట్రేగిపోతుంది. దీనికి కారణం అధికారులు రాజకీయ నాయకుల కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు కబ్జా చేసిన భూములకు నామమాత్రపు నోటీసులు ఇస్తూ జిల్లా ఉన్నత స్థాయి అధికారులను సైతం తప్పుడు నివేదికలు ఇస్తూ బురిడీ కొట్టిస్తున్నారని సమాచారం. కన్నాల గ్రామంలో ట్రాక్టర్ల తో



ప్రభుత్వ భూమిని చదును చేస్తూ కొందరు బడ రాజకీయ వ్యక్తులు రాత్రి సమయంలో కబ్జా చేయడం కన్నాల గ్రామంలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది.



### ఎన్టీపీపీలో చీఫ్ ఎలక్ట్రికల్
## ఇన్స్పెక్టర్ పర్యటన

**జైపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పెగడపల్లి సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో శనివారం తెలంగాణ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ నందకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా 800 మెగావాట్ల నూతన ప్లాంట్ కోసం ఏర్పాటుచేసిన పవర్ సబ్ స్టేషన్ను ఈడీ చిరంజీవి, జీఎం నరసింహారావుతో కలిసి తనిఖీ చేశారు. అలాగే ఎస్టీపీపీలోని 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలారు పరిశీలించి దాని నిర్మాణం, రక్షణ పరంగా తీసుకున్న చర్యలకు అధికారులను ప్రశంసించారు. ఆయన వెంట డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ రాజు, ఏజీఎంలు మదన్మోహన్, శ్రీనివాస్, నూతన ప్లాంట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఉన్నారు

### ఫోన్ చేసుకుంటానని
## తీసుకొని నగదు కాజేసి..

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఫోన్ చేసుకుంటానని తీసుకొని బాధితుడి అకౌంట్లో నుంచి డబ్బులు కాజేసిన ఘటన ఆదిలాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. టూ టౌన్ సీఐ కె. నాగరాజు తెలిపిన వివరాల మేరకు.. వాఘపూర్కు చెందిన చాకటి శ్రీకాంత్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 4న ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భుక్తపూర్ సమీపంలో ఓ వ్యక్తి స్కూటీపై వచ్చి ఫర్నిచర్ సామాను తీసుకెళ్లాలని ఆటో డ్రైవర్ కు సూచించాడు. ఈ క్రమంలో ఫోన్ చేసుకుంటానని అతని వద్ద నుంచి తీసుకొని పరారయ్యాడు. బాధితుడి అకౌంట్ నుంచి రూ. 51,600 డ్రా చేసినట్లు సందేశం వచ్చింది. దీంతో బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

### మధుకర్ మృతికి కారకులను
## కఠినంగా శిక్షించాలి

**మందమర్రి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
అధికార పార్టీ నాయకుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడిన వేమనపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు యేట మధుకర్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు దేవరనేని సంజీవరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధుకర్ మృతికి వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సైలు కారణం అని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డప్పటికి ఇంతవరకు బాధ్యులపై ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షించడంతో పాటు ఎస్ఐ పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.



# బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత



### ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. వారికి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్డ్ లైన్, ఐసీపీఎస్, ష్యూర్ ఎన్జీవో పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు ఎవరికి భయపడకుండా డయల్ 1098,100 నంబర్లకు కాల్ చేయాలన్నారు. అనంతరం జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ... కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాలిక సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం బాగుందన్నారు. బాలికలతో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, క్రీడా పాఠశాలకోచ్ కబిర్ దాస్, డిసిపియు కౌన్సిలర్ పద్మ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ వెంకటేష్, ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్వైజరలు కిరణ్, సౌజన్యలు పాల్గొన్నారు.

### వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడి
# ఆత్మహత్య కేసులో 12 మంది పై కేసు నమోదు

**ఎస్సై పై బదిలీ వేటు - నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణుల ఆందోళన - బందోబస్తు మధ్య మధుకర్ అంత్యక్రియలు**





**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి మండల బిజెపి అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైన 12 మందిపై నీల్వాయి పోలీస్ స్టేషన్లో శనివారం కేసు నమోదయింది. మృతుని కుమారుడు ఏట రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు స్పందించారు. మధుకర్ ఆత్మహత్యకు కారకులైన రుద్రభట్ల సంతోష్ కుమార్, గాలి మధు, చింత కింది కమల, చెన్నూరి సమ్మయ్య, సాబీర్ అలీ, మంత్రి రమేష్, జడగల్ల శారద, అద్దెరపల్లి రాజేశ్వరి, మన్నెపల్లి ప్రమీల, జంపంమారక్క, కొండపల్లి లక్ష్మి, మనేపల్లి మల్లేష్, నాయిని శైలజలపై కేసు నమోదు అయింది. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల రెండున నీల్వాయి గ్రామంలోని కొత్తగూడెం కాలనీలో దసరా వేడుకలలో నిందితులు డిజె సౌండ్ సిస్టంతో ఇబ్బందులు కలిగించగా ఏట మధుకర్ 100 డయల్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో నిందితులు మధుకర్ ఇంటి మీదకి వచ్చి అసభ్యంగా దూషించారు. ఏ-11 అయినా కొండపల్లి లక్ష్మి పోలీస్ స్టేషన్లో మధుకర్ పై ఫిర్యాదు చేయడంతో అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఏట మధుకర్ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేశారు. రాజకీయంగా ఎదుగుతున్న మధుకర్నునిందితులు కుట్ర పన్నారని ఫిర్యాదులో మృతుని కుమారుడు వేట రవికుమార్ పేర్కొన్నారు.

**బందోబస్తు మధ్య మధుకర్ అంత్యక్రియలు..**
శనివారం భారీ పోలీసు బందోబస్తు మధ్య నీల్వాయి గ్రామంలో ఏట మధుకర్ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు, గ్రామస్తులు నిర్వహించారు. పెద్దపెల్లి మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబులు అంతిమయాత్రలో పాడెను మోశారు. కాంగ్రెస్ పాలనలో రాక్షసత్వం రాజ్యమేలుతుందన్నారు.

**పలు మండలాలలో ఆందోళనలు...**
కాంగ్రెస్ నాయకుల అరాచకత్వాన్ని నిరసిస్తూ శనివారం తాండూర్, బెల్లంపల్లి, వేమనపల్లి మండలాల్లో బిజెపి నాయకులు ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పెట్టిన తప్పుడు కేసు వల్లే బిజెపి వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.



### ధన్ ధాన్య కృషి యోజనను
## సద్వినియోగం చేసుకోవాలి

**జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌రావ్**

**జైనూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ రంగంలో వెనుక బడిన రైతుల జీవన ప్రమాణాలు మెరుగు పర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ధన్ ధాన్య కృషి యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ సూచించారు. వర్చువ ల్‌గా ప్రధాని నరేంద్రమోది శనివారం ఇచ్చిన ఉపన్యాసాన్ని నాయకులు తిలకించారు. ఈ సందర్భంగా మార్కె ట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావ్ మాట్లాడుతు రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షే మ పథకాలు అమలు చేస్తున్నాయ న్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెందుర్ ప్రకాష్, మాజీ డైరెక్టర్ కనక గంగారాం, సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ, మేస్రాం గోవింద్‌రావ్, రైతులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలను ఆపాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో భూ అక్రమణలను అడ్డుకోవాలని జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం నడి మధ్యలో మూసి వేయబడిన సౌత్ క్రాస్ కట్ మైన్ చుట్టూ స్థలం ను అక్రమించి, రాజకీయ పలుకుబడి ఉన్న కొంతమంది వ్యక్తులు కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడం జరుగుతుంది. అప్పుడు సింగరేణి అధికారులు ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఇప్పుడు మధ్యలో ఉన్న స్థలం ను అక్రమంచ ప్రయత్నాన్ని అడ్డుకున్న ఉద్యోగి, మరలా రాత్రికి రాత్రే దేవుళ్ళ పేరిట గద్దెలు నిర్మించి భూ అక్రమాలకు లేపిండ్లు. ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన శాసన సభ్యులు, అక్రమదారులకు అడ్డంగా నిలవడం కంచె చేనును మేషిన విధంగా ఉంది. బెల్లంపల్లి పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఈ స్థలం కేటాయించాలని సంబంధిత అధికారులను జేఏసీ డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో ఆ స్థలంలో జేఏసీ స్వాధీన పరుచుకొని ఇల్లు లేని పేదలకు పంచి పెడతామని తెలియజేయుచున్నది. దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తుందన్నారు.

# డీసీసీ అధ్యక్ష పదవీ ఎన్నిక కోసం అందరి అభిప్రాయాలు సేకరిస్తాం




- క్షేత్రస్థాయి పరిశీలనతోనే డీసీసీ ఎన్నిక
- ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్
- కుమ్రంభీం జిల్లాలో డీసీసీ ఎన్నిక ప్రక్రియ ప్రారంభం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికను పారదర్శకంగా చేపడుతామని ఎన్నిక పరిశీలకుడు, ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో అధ్యక్ష ఎన్నిక నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశానికి పీసీసీ పరిశీలకులు శ్రీనివాస్, అనిల్ కుమార్, జ్యోతి, ఉపాధ్యక్షురాలు సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుల ఎన్నికకు అధిష్టానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల అధ్యక్ష ఎన్నిక నిర్మాణపై వచ్చినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ గెస్ట్ హౌస్‌లో ఉదయం 10.30 గంటలకు డీసీసీ స్థాయి సమావేశం , మధ్యాహ్నం 12 . 30 గంటలకు సిర్పూర్ నియోజకవర్గ సమావేశం, 13న జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్ నియోజకవర్గస్థాయి సమావేశంఏర్పాటు చేసినట్లు వివరించారు. 14న సాధారణ ప్రజలతో పాటు మేధావుల ద్వారా అభిప్రాయాన్ని సేకరిస్తామని చెప్పారు. ఈ నెల 19న పోటీలో ఉన్న అభ్యర్థులతో ముఖాముఖి ఉంటుందని వివరించారు. జిల్లా అధ్యక్ష ఎంపికపై ఎలాంటి ఒత్తిళ్లు ఉండవని,పైరవీలకు తావు లేకుండా ఎన్నిక చేపడుతామని స్పష్టం చేశారు. రెండు జిల్లాలలో పర్యటించి నివేదికను అధిష్టానానికి అందిస్తామని, అధిష్టానం నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓబీసీ, మహిళా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని గుర్తించడంతోపాటు సమర్థులైన నాయకులను ఎంపిక చేస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి అందరి అభిప్రాయాలను సేకరించడంతోపాటు అభ్యంతరాలను కూడా పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యామ్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేష్ పాల్గొన్నారు.



### ఆదివాసీలకు నిత్యవసర

## సరుకులు పంపిణీ

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

పెంచికల్ పేట్ మండల పరిధిలోని మురళిగూడ, జిల్లేడ గ్రామాల, 300 మంది ఆదివాసి ప్రజలకు శనివారం రాబిన్ వుడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పోలీస్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పోలీస్ శాఖ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సహాయం అందిస్తామని తెలిపారు.

## యువకుడు ఆత్మహత్య



**లక్షెట్టిపేట, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దౌడేపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పడి దండేపల్లి మండలంలోని కోర్విచెల్మా గ్రామానికి చెందిన సొటేపల్లి మౌళి (32) అనే యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని ఎస్ఐ గోపతి సురేష్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రోజు మాదిరిగా శనివారం ఉదయం 4 గంటలకు తన భార్య తో వాకింగ్ వెళ్తానని చెప్పి వెళ్ళాడు. ఎనిమిది గంటల వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అతని జాడ కోసం వెతకాగా దౌడేపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావి దగ్గర బైక్ పెట్టి వ్యవసాయ బావివద్ద చెప్పులు సెల్ ఫోన్ పెట్టి ఉన్నాయని తెలియడంతో బావిలో వెతకాగా మృతదేహం లభ్యం అయిందన్నారు. మృత్తునికి భార్య సంజన10 నెలల వయస్సు గల జయరాం అనే కొడుకు ఉన్నారు. మృతుడు ఆర్థిక ఇబ్బధులతో ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని అతని తండ్రి లచ్చన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### కేజీబీవీలో అంతర్జాతీయ

## బాలికల దినోత్సవం

**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ కేజీబీవీ అర్బన్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. నిర్వాకులు శరత్ కుమార్ అంతర్జాతీయ బాలికల హక్కులపై అవగాహన కల్పించి బాలికల సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆర్థిక అక్షరాస్యత నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అరిక రాజేశ్వర్ భూషణ్ జున్ను అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ అక్కగా బాధ్యతల నిర్వహణ

**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల వినూత్న కార్యక్రమాలతో జిల్లా ప్రజలకు మరింత చేరువవుతున్నారు. శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మహిళా పోలీసులు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో మమేకమై వినూత్న కార్యక్రమాలను నిర్వహించి బాలికలకు భరోసా కల్పించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలలో పోలీసు అక్క పేరుతో ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం చదువుకోవడం డ్రాయింగ్ వేయడం సైబర్ నేరాలు బాలికల హక్కులపై అవగాహన విద్య అవకాశాలు 100 డేస్ ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కల్పించి ఈ అవసరం వచ్చినా పోలీస్ అక్కను సంప్రదించాలన్నారు. మహిళా పోలీసులు విద్యార్థులతో కలిసి ఆటపాట కాలక్షేపరాలతో గడిపి వారితో అనుబంధాన్ని పెంచుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపై జిల్లా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





### రైళ్ళకు హాల్టింగ్ సౌకర్యం

## కల్పించాలని మంత్రికి వినతి

**మందమర్రి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

పట్టణ రైల్వే స్టేషన్‌లో పలు రైళ్ళకు హాల్టింగ్ సౌకర్యం కల్పించి ప్రయాణికులకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించాలని లెదర్ పార్కు సాధన చర్మకార ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయ్ కుమార్ కోరారు. ఈ మేరకు శనివారం పట్టణ పర్యటనకు వచ్చిన రాష్ట్ర కార్మిక గనులు ఉపాధి శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందచేసి మాట్లాడారు. పట్టణ రైల్వే స్టేషన్లో రామగిరి, సింగరేణి, కాగజ్‌నగర్ -సికింద్రాబాద్ మధ్య నడిచే కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పట్టణ రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ కల్పించాలని కోరారు. పట్టణంలో రైళ్ల హాల్టింగ్ లేకపోవడం వల్ల ప్రజలు బెల్లంపల్లి, మంచిర్యాలకు వెళ్లి ప్రయాణం చేస్తూ ఆర్థికంగా నష్టపోతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్‌కు అన్ని బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి వయా బిజోన్ మీదుగా మందమర్రి మార్కెట్ కు, మార్కెట్ నుండి సండ్రోన్ పల్లి, సారంగపల్లి, ఆదిల్‌పేట్, పొన్నారం, గుడిపల్లి వెంకటాపూర్‌ల మీదుగా కాన్కూర్ వరకు తిరిగి మందమర్రి మార్కెట్‌కు వచ్చి బిజోన్ మీదుగా మంచిర్యాల చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని, అంతే కాకుండా మందమర్రి మార్కెట్, సారంగపల్లి, ఆదిల్ పేట, జెండా వెంకటాపూర్, శ్రావణ్ పల్లి, మామిడిగట్టు, అవడం వరకు ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు సౌకర్యం కల్పించడం మూలంగా గ్రామీణులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడమే కాక ఆర్థిక భారం తప్పుతుంద న్నారు. పట్టణంలోని లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి బిల్డింగ్ మరమ్మతులు చేపట్టి రంగులు వేయించాలని, నూతన బిల్డింగ్ నిర్మాణం చేయించాలని, హైదరాబాద్ గచ్చిబౌలి హెడ్ ఆఫీస్‌లో బూట్లు కుట్టే వందల మిషన్లు వృధాగా పడి ఉన్నాయని అక్కడి 40 మిషన్లు పట్టణంలోని లెదర్ పార్క్ లో ఏర్పాటు చేయడం ద్వారా సుమారు 400 మందికి ఉపాధి దొరుకుతుందని ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ బూట్లు, లేడీస్ బ్యాగ్స్, పర్సులు, బెల్టులు, స్కూల్ బ్యాగ్స్ తయారు చేయడంతో వేలాది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు ప్రారంభం



**రెబ్బెన, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం గోలేటి పట్టణంలో రాష్ట్రస్థాయి సెపక్ తక్రా అండర్-14, అండర్-19 బాలబాలికల పోటీలను సింగరేణి జీఎంఎం.విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సెపక్ తక్రా బాలబాలికల టోర్నమెంట్ గోలేటిలో నిర్వహించడం శుభపరిణామని తెలిపారు. ఇక్కడ ఎన్నో టోర్నమెంట్‌లు జరుగుతున్నాయని, గోలేటిలో ఎంతో మంది జాతీయ, అంతరాత్జీయ స్థాయి టోర్నమెంట్ ఆడినవారు ఉండడం గర్వకారణమన్నారు. సింగరేణి తరపున క్రీడాకారులకు, స్టేట్ అఫీషియల్స్‌కు క్లబ్‌లో గదులు ఇచ్చామన్నారు. సింగరేణి తరపున అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఇక్కడికి రావడం మాకు ఎంతో గర్వ కారణంగా ఉందని, పిల్లలు క్రమశిక్షణతో ఆడి జాతీయ స్థాయిలో పతకాలు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర చైర్మన్ రాజారెడ్డి, భాద్రేషం, ఆర్.నారాయణరెడ్డి, ఆర్.నారాయణరావు, రాజయ్య, జరిపుద్దీన్, భాస్కర్, రామకృష్ణ, మల్లేష్, దినేష్, శ్రీనివాష్‌రావు, వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, జగ్గయ్య, చక్రపాణి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**మంచిర్యాల, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డి మాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలోగల అంబేద్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. బీసీ జాతీయ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలకు అనేక హామీలిచ్చి విస్మరించిందన్నారు. బీసీలను మభ్యపెట్టి మాయ చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉం టే గవర్నర్‌పై ఒత్తిడి చేసి బిల్లుకు ఆమోదముద్ర వేయించాలన్నారు.



## టైం లాక్ చేసుకున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' టీజర్..!

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా దర్శకుడు పి మహేష్ బాబు తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే "ఆంధ్ర కింగ్ తాలూకా". ప్రతీ ఫ్యాన్ బయోపిక్ అంటూ ప్రమోట్ చేస్తున్న ఈ సినిమా నుంచి ఇది వరకు వచ్చిన గ్లింప్స్, పాటలు ఆడియెన్స్ ని ఆకట్టుకున్నాయి. ఇక ఫైనల్ గా చిత్ర యూనిట్ సినిమా టీజర్ రిలీజ్ కి రంగం సిద్ధం చేశారు.ఇలా నిన్న దాని తాలూకా డేట్ ఇస్తే ఇప్పుడు మేకర్స్ టైం ని లాక్ చేసేసారు. దీంతో ఈ టీజర్ రేపు అక్టోబర్ 12 ఉదయం 11 గంటల 7 నిమిషాలకి వదులుతున్నట్టుగా ఖరారు చేశారు. మరి ఈ అవైటెడ్ టీజర్ ఎలా ఉంటుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి వివేక్ మెర్విన్ లు సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ నవంబర్ 28న సినిమా గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.

## నాభ అందాలతో మత్తెక్కిస్తున్న ఇస్మార్ట్ బ్యూటీ!



నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది అందాల భామ నభా నటేష్ మొదటి సినిమాలో అల్లరిపిల్లగా కనిపించి తెలుగు ప్రేక్షకుల దృష్టిలో బాగానే పడింది. ఈ సినిమా తరువాత అమ్మడు ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. తెలంగాణ పోరి చాందినీగా నభా నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమా తరువాత ఈ చిన్నదాన్ని ఎవరు ఆపలేరు అనుకున్నారు. కానీ, అన్ని అనుకున్నట్లు జరిగితే జీవితం అవ్వదు కదా. అలాగే నభాకు అవకాశాలు వచ్చాయి కానీ, ఆశించిన గుర్తింపు మాత్రం దక్కలేదు.2021 తరువాత ఈ చిన్నది వెండితెరపైనే కాదు ఇండస్ట్రీలో కూడా ఎక్కడా కనిపించలేదు. ఒక పెద్ద యాక్సిడెంట్.. దాని నుంచి కోలుకోవడానికి సమయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చింది.ఇక రీఎంట్రీలో సినిమాలతో బిజీగా ఉంటుంది అనుకుంటే ఫోటోషూట్స్ తో సోషల్ మీడియా లో యుద్ధం ప్రకటించింది. నిత్యం హాట్ హాట్ ఫొటోస్ తో కుర్రకారుకును గిలిగింతలు పెడుతూ వారి కంటికి కునుకే లేకుండా చేస్తుంది.పండగ వస్తే పద్ధతిగా.. వీకెండ్ వస్తే వెరీ హాట్ గా ఫోటోషూట్స్ చేస్తూ పిచ్చెక్కిస్తుంది. ఇక తాజాగా నభా చీరకట్టులో చూపు తిప్పుకోనివ్వకుండా చేసింది అంటే ఆశ్చర్యపోనవసరం లేదు. నిండుగా చీరకట్టుకొని.. నడుము అందాలను ఎరగా వేసి.. కవ్వించే చూపులతో క్రైపెక్కించింది. కాటుక కళ్లను చూస్తూనే మత్తెక్కిపోయే ఫ్యాన్స్ కు.. ఏకంగా నడుము అందాలను చూపించి షేక్ అయ్యేలా చేసింది.అంతటి అందాన్ని అలా చూసేసరికి ఫ్యాన్స్ చూపు తిప్పుకోలేకపోతున్నారు. అందమే అసూయ పడేలా ఉందే అని కొందరు.. చిట్టి నడుమును చూపి.. చిత్రహింస చేస్తుందే అని ఇంకొందరు కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

## 'డూడ్' సినిమాలో ఆ పాయింట్ టచ్ చేస్తున్నాం



ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు జంటగా నటించిన తాజా తమిళ చిత్రం "డూడ్" వచ్చే అక్టోబర్ 17, 2025 న థియేటర్లలో విడుదలకానుంది. కొత్త దర్శకుడు కీర్తిశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ఇప్పటికే విడుదలై, మంచి కామెడీ, ఎమోషన్స్ ఉన్న చిత్రంగా ప్రేక్షకుల మనసు దోచింది. ఈ సందర్భంగా ప్రదీప్ ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఈ సినిమా ఎలా ఉండబోతుందో, ఇది ఏ విషయాన్ని ప్రాధాన్యంగా చూపించబోతోందో చెప్పారు.ప్రదీప్ మాట్లాడుతూ, "డూడ్ సినిమా సుమారు 70% వరకూ లవ్ టుడే లా ఉంటుంది. కామెడీ ఇందులో కూడా ఉంటుంది. కానీ, డూడ్ లో ఎమోషన్ మరింత ఎక్కువగా ఉంటుంది. 'లవ్ టుడే'లో లాస్ట్ సీన్స్ మాత్రమే సీరియస్‌గా ఉండేవి. కానీ డూడ్ లో 20వ నిమిషం నుంచి ఎమోషనల్ జర్నీ మొదలవుతుంది" అని తెలిపారు.ఈ సినిమా యువతను మాత్రమే కాకుండా, కుటుంబ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేలా రూపొందించబడిందని చెప్పారు. ఇంటి లోని అసహనకరమైన బంధాలను చూపించబోతున్నారు. ఈ సినిమా ముఖ్యంగా ఒక సామాజిక సమస్యను చూపించబోతోంది. మన సమాజంలో ఇంకా చాలా మంది మహిళలు తమకు అన్యాయంగా, హింసాత్మకంగా వ్యవహరించినా, వివాహ బంధం కోసం దానిని సహించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రదీప్ ఇలా చెప్పారు:"ఇప్పటికి కొన్ని ఇళ్లల్లో మహిళలు, శారీరకంగా హింసకు గురయ్యే బంధంలో కూడా, తాము పెళ్లి చేసుకున్నాం కాబట్టి సహించాల్సిందేనని అనుకుంటున్నారు. కానీ నా అభిప్రాయం ప్రకారం, వ్యక్తి ముఖ్యమా లేక పెళ్లి అనేది ముఖ్యమా అన్నది తేల్చుకోవాలి. బాధను భరించాల్సిన అవసరం లేదు."ఈ సందేశాన్ని ప్రేక్షకులకు కామెడీతో పాటు, సీరియస్ గా చెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ కథను తెరపైకి తీసుకొచ్చినట్లు తెలిపారు.తన అభిమానులను నిరాశపరచనని అంటున్న ప్రదీప్.. లవ్ టుడే, డ్రాగన్ వంటి చిత్రాలతో పొందిన ప్రేక్షకుల ఆదరణను ఈ సినిమాతో కొనసాగించాలని ప్రదీప్ భావిస్తున్నారు. డూడ్ సినిమా కేవలం ఓ యూత్ ఎంటర్‌టైనర్ మాత్రమే కాదు, ఇంట్లో జరిగే హింసాత్మక సంబంధాలపై మాట్లాడే కుటుంబ కథా చిత్రం కూడా. నవ్వులు పంచుతూనే, సీరియస్ సందేశాన్ని అందించబోతున్న ఈ సినిమాపై ఇప్పటినుంచే ఆసక్తి నెలకొంది. అక్టోబర్ 17న డూడ్ థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మళ్లీ అదే తప్పు



శ్రీ లీల.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న ఈమె.. ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. వరుస అవకాశాలు అయితే వస్తున్నాయి కానీ సక్సెస్ రేట్ మాత్రం నిల్ అని చెప్పడంలో సందేహం లేదు. సాధారణంగా ఒకసారి దెబ్బతిన్న తర్వాత మరొకసారి కచ్చితంగా ఎవరైనా సరే కళ్ళు తెరుచుకుంటారు. కానీ శ్రీ లీలా మాత్రం మళ్లీ అదే తప్పు చేస్తూ అభిమానులను టెన్షన్లో పెట్టేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం..కే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో పెళ్లి సందD అనే సినిమాతో హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది శ్రీ లీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ధమాకా సినిమాతో బ్లాక్ మాస్టర్ విజయాన్ని అందుకొని.. స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. ఎంత వేగంగా అయితే స్టార్ స్టేటస్ లభించిందో.. అంతే స్పీడుగా బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ సినిమాలు ఆమె ఖాతాలో పడ్డాయి. దీంతో శ్రీ లీల స్టోరీ సెలక్షన్ మీద, ఆమె యాక్టింగ్ మీద, క్యారెక్టర్ మీద పలు రకాల సెటైర్లు కూడా వినిపించాయి.ధమాకా సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టాయి. అలా రామ్ పోతినేని తో స్కంద, బాలకృష్ణ హీరోగా నటించిన భగవంతు కేసరి సినిమాలో బాలయ్యకు కూతురుగా, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ తో ఆదికేశవ, నితిన్ తో ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, మహేష్ బాబుతో గుంటూరు కారం, గాలి కిరీటి రెడ్డితో జూనియర్ ఇలా దాదాపు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నా.. ఈమె కెరియర్ కి పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. చివరిగా వచ్చిన జూనియర్ సినిమాతో నైనా సక్సెస్ అందుకుంటుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. ఇందులో 'వైరల్ వయ్యారి' పాట ఈమె నటనను ఊహించని రేంజ్ కు తీసుకెళ్లింది. కానీ ఈ సినిమా కూడా పెద్దగా ఈమెకు వర్కౌట్ కాలేదు. పైగా పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ చేసింది.ఇప్పుడేమో రవితేజ తో మాస్ జాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. కానీ ఈ సినిమా హడావిడి కూడా పెద్దగా కనిపించడం లేదు. పైగా హిందీలో ఆషికీ 3 అంటూ అక్కడి ప్రేక్షకులను పలకరించడానికి వెళ్లిన ఈమె.. మొదట్లోనే ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంది. దీనికి తోడు ఆషికి 3పై కూడా అక్కడ పెద్దగా అంచనాలు ఉన్నట్టు కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో ఇప్పుడు మళ్లీ తమిళంలో శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు ఈ సినిమా తర్వాత మళ్లీ శివ కార్తికేయన్ హీరోగా సిబి చక్రవర్తి దర్శకత్వంలో నటించబోయే సినిమాలో కూడా చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అసలే మదరాసి సినిమాతో డిజాస్టర్ ను మూటగట్టుకున్న శివ కార్తికేయన్.. ఇప్పుడు పరాశక్తితో రాబోతున్నారు. కనీసం ఈ సినిమా అయినా ఈమె కెరియర్ కు సక్సెస్ అందిస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకప్పుడు కథలను సరిగ్గా ఎంచుకోక వరుసగా డిజాస్టర్ లను మూటగట్టుకున్న శ్రీ లీల.. ఇప్పుడు మళ్లీ అదే దారిలోనే వరుసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్రకటిస్తోంది. కనీసం ఇప్పటికైనా మంచి సబ్జెక్టును ఎంచుకుందా.. లేక మొదట్లో లాగే వరుస ఆఫర్లను అందుకొని డిజాస్టర్ లను మూటగట్టుకుంటుందా అనే విషయం తెలియాలి అంటే ఈ సినిమాలు తెరకెక్కే వరకు ఎదురు చూడాల్సిందే. మరి ఇప్పటికైనా అమ్మడు కాస్త ఆచితూచి అడుగు వేస్తే.. కెరియర్ ఉంటుందని.. లేకపోతే తిప్పలు తప్పవని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మరి శ్రీ లీల నిర్ణయం ఎలా ఉందో తెలియాలి అంటే ఈ సినిమాలో ఫలితాలు తెలియాల్సిందే.







# ప్రజలకు చేరువ కానున్న న్యాయ సేవలు






- ఒకే చోట అన్ని రకాల న్యాయసేవలు
- నస్పూర్‌లో జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ పనులు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**మంచిర్యాల, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ స్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయ మూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమ పాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని, కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరు గుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలి పారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి, పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, శివ్వారం మొసళ్ళ అభయార ణ్యం, సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కోర్టు, వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం, స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమ స్యలకు అవకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మ రింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనుల ను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమా ణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరి న్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంత రం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యులను 48 గంటల్లో అరెస్టు చేయాలి

- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్
- బీజేపీ మండల అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ

**వేమనపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహ త్యకు కారకులైన వారు ఎక్కడున్నా పోలీసు అధికారులు 48 గంటల్లోపు అరెస్టు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి మధుకర్ కుటుంబ సభ్యులను నీల్వాయి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు, కాంగ్రెస్ నాయకులు అనేక వేధింపులకు గురి చేయడంతోనే మధుకర్ ఆత్మహత్య



చేసుకున్నట్లు అర్థమవు తుందన్నారు. ఇంత ధైర్యం ఉన్న నాయకుడు ఆత్మహత్య చేసుకున్నాడంటే పోలీసుల వేధింపులు ఎంత తీవ్రస్థాయిలో ఉన్నాయో అర్థమవుతుందన్నారు. సద్దుల బతుకమ్మ పండగ రోజు మధుకర్ ఇంటి సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలు డీజే బాక్సులు పెట్టుకుని అధికంగా సౌండ్ పెట్టడంతో మధుకర్ ఇంట్లోని వారం దరు భయ బ్రాంతులకు గురి కావడంతో మధుకర్ డయల్ 100కు సమాచారం అందించాడని తెలిపారు. న్యాయం చేయాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతూ అన్యాయంగా ఒక మంచి వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వేధింపులకు గురి చేయడంతో మానసికంగా ఆందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మధుకర్‌ది ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ పార్టీ చేయించిన హత్యగానే తాము భావిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకుల వేధింపులకు బీజేపీ నాయకులు ఆత్మహత్యలు చేసుకో వద్దని సూచించారు. బతికి కొట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని ధైర్యం చెప్పారు. మధుకర్ మృతికి కారణమైన వారిపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, బీజేపీ జిల్ల అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, బీజేపీ రాష్ట్ర నాయ కులు కొయ్యల ఏమాజీ, దుర్గం అశోక్, గోమాస శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. కాగా ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇద్రిస్ ముఖ పక్షవాతంతో అనారోగ్యం పాలై ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పటేల్ శనివారం పట్టణంలోని మొగల్‌పురలోని నివాసంలో కలిసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండి చికిత్స తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తన ఇంటికి వచ్చి పరామర్శించి ధైర్యం ఇచ్చినందుకు కు టుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొరికినేని దయానంద్ ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ అహ్మద్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ తోటా సత్యం, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆసిఫ్ అలీ, ఖానాపూర్ జామా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మైనారిటీపట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, నాయకులు మహమ్మద్ ముషీర్, ఆమెర్, శారు, పాల్గొన్నారు.

